RNI-TELTEL/2017/72695

7 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

గురువారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :184

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## దాడులను తిప్పికొట్టాలి

**సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలకు తగు జవాబివ్వాలి**

- 'భారత్-ఇండియా' వివాదంపై నోరెత్తవద్దు
- ఎవరూ చరిత్రలోతుల్లోకి వెళ్లొద్దు..
- రాజ్యాంగబద్ధ వాస్తవాలకే పరిమితమవ్వండి
- కేంద్ర మంత్రులకు ప్రధాని మోదీ హెచ్చరిక
- ఈ అంశంపై అధికారిక ప్రతినిధి మాత్రమే స్పందించాలని స్పష్టీకరణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కుమారుడు, ఆ రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు తగు సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ అన్నారు. సనాతన ధర్మంపై దాడులను వాస్తవాలతో తిప్పికొట్టాలని కేంద్ర మంత్రులకు సూచించారు. అలాగే ఇండియా పేరును భారత్‌గా మార్చే అంశంలో ఎవరూ మాట్లాడరాదని హెచ్చరించారు. అధికార ప్రతినిధి మాత్రమే దీనిపై స్పందించాలని స్పష్టం చేశారు. జి-20 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో బుధవారమిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. 'చరిత్ర లోతుల్లోకి వెళ్లవద్దు. రాజ్యాంగబద్ధమైన

వివరాలు 2లో..

## పాత టీడీపీ బ్యాచ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఫోకస్

- తనకున్న పరిచయాలతో మంతనాలు జరుపుతున్న రేవంత్
- ఇప్పటికే సీతా దయాకర్‌రెడ్డి, తుమ్మలతో సంప్రదింపులు
- అధికార పార్టీలోని అసంతృప్తులతోనూ చర్చలు
- ఆ లీడర్ల విషయంలో బీఆర్ఎస్‌లో టెన్షన్

వివరాలు 2లో..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలోని పాత టీడీపీ లీడర్లపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. వివిధ నియోజకవర్గాల్లో అప్పట్లో టీడీపీలో యాక్టివ్?గా పనిచేసి.. ఆ తరువాత బీఆర్ఎస్, ఇతర పార్టీల్లో జాయిన్ అయినవాళ్లందరినీ కాంగ్రెస్?లోకి తీసుకువచ్చేందుకు పావులు కదుపుతోంది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తనకున్న పరిచయాలతో ఈ ప్రయత్నాలు ఇప్పటికే వేగవంతం చేశారు. ఇందుకోసం ఆయన చంద్రబాబు నాయుడు సర్కిల్?ను కూడా వాడుకుంటున్నారని తెలిసింది.

బీఆర్ఎస్ ఫస్ట్ లిస్ట్ ప్రకటించిన తరువాత ఎవరెవరు అసంతృప్తులు ఉన్నారో తెలుసుకొని, వాళ్లని పార్టీలోకి లాగేందుకు కాంగ్రెస్ పార్టీ ప్లాన్లు వేసి అమలు చేస్తోంది. బీఆర్ఎస్?లో ప్రాధాన్యం ఉండి.. టికెట్ దక్కని వాళ్లను పార్టీలో చేర్చుకోవడంతో పాటు.. టీడీపీ క్యాడర్?ను తమవైపునకు తిప్పుకుంటే ఓటు బ్యాంకు కలిసి వస్తుందనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నది. సిటీలో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొందరిపై వ్యతిరేకత ఉన్నప్పటికీ సీఎం కేసీఆర్ టికెట్లు ఇవ్వడానికి కారణం కూడా వారు కాంగ్రెస్ వైపు వెళ్లకూడదనే ఆలోచనలో భాగమేనని అధికార పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు.

**లైన్లోకి తుమ్మల, సీతా దయాకర్ రెడ్డి**

టీడీపీ మహిళా నేత, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డిని పార్టీలోకి రావాలని కాంగ్రెస్ ఆహ్వానించింది. పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి తదితరులు ఆమె నివాసానికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత వాళ్లు పీసీసీ చీఫ్?తో భేటీ అయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరావు రాజకీయాల్లో సుపరిచితుడు. టీడీపీతోనే ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1982లో ఎన్టీఆర్ సమక్షంలో టీడీపీలో చేరి సుదీర్ఘకాలం పనిచేశారు. అనంతరం టీఆర్ఎస్?లో చేరి 2016లో పాలేరు ఉప ఎన్నికలో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2018 ముందస్తు ఎన్నికల్లో

## అగ్రిగోల్డ్ కేసులో ఈడీ చార్జ్‌షీట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడుల పేరుతో భారీ కుంభకోణానికి పాల్పడ్డ అగ్రిగోల్డ్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) బుధవారం చార్జ్‌షీట్ దాఖలు చేసింది. నాంపల్లిలోని మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో ఫైనల్ చార్జ్?షీట్ ఫైల్ చేసింది. ప్రమోటర్లు అవ్వా వెంకటరామారావు, ఏవీ శేషునారాయణరావు, హేమసుందర వరప్రసాద్?ను ప్రధాన నిందితులుగా పేర్కొంది. అగ్రిగోల్డ్ ఫామ్ ఎస్టేట్స్‌కు చెందిన 11 అనుబంధ కంపెనీలు సహా మొత్తం 27 మందిపై అభియోగాలు మోపింది. ఈడీ చార్జ్?షీట్‌ను కోర్టు విచారణకు స్వీకరించింది. నిందితులు, కంపెనీల డైరెక్టర్లను అక్టోబర్ 3న కోర్టుకు హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు జారీ చేసింది.

**8 రాష్ట్రాల్లో డిపాజిట్ల సేకరణ**

అగ్రిగోల్డ్ సంస్థ దేశవ్యాప్తంగా డిపాజిట్లు సేకరించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు

వివరాలు 2లో..

## వరద బాధితులకు సహాయం చేయండి

**రెడ్ క్రాస్ వలంటీర్లకు గవర్నర్ సూచన**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు సహాయం చేయాలని రెడ్ క్రాస్ యూనిట్లకు గవర్నర్ తమిళిసై సూచించారు. నిత్యావసర వస్తువులు, అన్నదాన కార్యక్రమాలు

వివరాలు 2లో..

## ఖలిస్థానీ తీవ్రవాదాన్ని సహించం!

**తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా బ్రిటన్‌లో అనుమతించబోమని ఆ దేశ ప్రధానమంత్రి రిషి సునక్ స్పష్టంచేశారు.**

**ఖలిస్థానీ తీవ్రవాదాన్ని సహించం!**

**మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచస్థాయికి ఎదిగింది**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా బ్రిటన్‌లో అనుమతించబోమని ఆ దేశ ప్రధానమంత్రి రిషి సునక్ స్పష్టంచేశారు. చట్టబద్ధంగా నిరసన తెలిపే హక్కు హింసాత్మక ధోరణులకు, బెదిరింపు కార్యకలాపాలకు వర్తించబోదన్నారు. బ్రిటన్‌లో ఖలిస్థానీ అనుకూల సంస్థల కార్యకలాపాలు పెరగటంపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆయన

వివరాలు 2లో..

## ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లుపై ఎందుకు ప్రస్తావించలేదు

**సోనియా గాంధీ తీరుపై ఎమ్మెల్సీ కవిత అసంతృప్తి**



- వివిధ ముఖ్య జాతీయ అంశాల్లో మహిళా బిల్లు ఎందుకు లేదని నిలదీత
- కాంగ్రెస్‌కు మహిళా బిల్లుపై చిత్తశుద్ధి లేదని విమర్శ

వివరాలు 2లో..



## ఇదిగో.. ల్యాండర్ దిగింది ఇక్కడే..!

**చంద్రునిపై విక్రమ్‌ను ఫొటో తీసిన నాసా ఆర్బిటర్**

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చంద్రయాన్-3కు సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. అయితే ఈ సారి అప్‌డేట్ ఇచ్చింది ఇస్రో కాదు. అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసా..! జాబిల్లి ఉపరితలంపై ఉన్న విక్రమ్ ల్యాండర్ చిత్రాన్ని నాసా విడుదల చేసింది. చంద్ర కక్ష్యలో తిరుగుతున్న నాసా లూనార్ రికానజెన్స్ ఆర్బిటర్ (ఎల్‌ఆర్‌వో) ఈ చిత్రాన్ని తీసింది. ఆ ఫొటోని నాసా తన ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేసింది. 'నాసాకు చెందిన ఎల్‌ఆర్‌వో వ్యోమనౌక ఇటీవల చంద్రుడి ఉపరితలంపై ఉన్న చంద్రయాన్-3 ల్యాండర్‌ను ఫొటో తీసింది. ఆగస్టు 23న ఇస్రో చంద్రయాన్-3 చంద్రుడి దక్షిణ

వివరాలు 2లో..

## ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటి?

**విపక్షాలను సంప్రదించకుండా ఏర్పాటు చేస్తారా?**

**పార్లమెంటులో 9 అంశాలపై చర్చిద్దాం..**

**ప్రధానికి సోనియాగాంధీ లేఖ**

**రాజకీయం చేస్తున్నారు.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శ**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రతిపక్షాలను సంప్రదించకుండానే పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడాన్ని కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ తప్పుబట్టారు. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ఈ సమావేశాల ఎజెండా ఏమిటో తమకు తెలియడం లేదన్నారు. మొత్తం ఐదు రోజుల సమయాన్నీ ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలకే కేటాయించారని ఆక్షేపించారు. తాము లేవనెత్తే 9 అంశాలపైనా చర్చించాలని ప్రధాని మోదీకి బుధవారం ఆమె లేఖ రాశారు. నిత్యావసరాల ధరల పెరుగుదల, పెరుగుతున్న నిరుద్యోగం, ఎంఎసఎంఈల్లో సంక్షోభం

వివరాలు 2లో..

## జీ-20 సదస్సు వేళ.. ఢిల్లీలో కూల్చివేతలు!

**పలుచోట్ల బస్తీలు కనిపించకుండా భారీ ఫ్లెక్సీల ఏర్పాటు**

**వార్తలను కొట్టిపారేసిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్**




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రపంచ దేశాల అధినేతలు జీ-20 సదస్సుకు రానుండడంతో.. దేశ రాజధాని నగరం ఢిల్లీలోని మురికి వాడలు కనిపించ కుండా ప్రభుత్వం వ్యూహాత్మకంగా చర్యలు తీసుకుంటోందా? అక్రమ నిర్మాణాల పేరుతో మురికి వాడల్లో కూల్చివేతలు జరుపుతోందా? ఈ ప్రశ్నలకు సీఎన్‌ఎన్ వార్తాచానల్ సహా..

వివరాలు 2లో..

# పాత టీడీపీ బ్యాచ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఫోకస్

- మొదటి పేజి తరువాయి

అదే సెగ్మెంట్ ?నుంచి ఓటమి పాలయ్యారు. ఈసారి ఆయనకు కేసీఆర్ టికెట్ ఇవ్వలేదు. దీంతో తుమ్మలను కూడా కాంగ్రెస్?లోకి తీసుకునేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆయన కూడా కాంగ్రెస్?లో చేరేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిజామాబాద్ నుంచి మరో సీనియర్? నేత మండవ వెంకటేశ్వరరావును కూడా పార్టీలోకి తీసుకువచ్చేందుకు చర్చలు జరపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

**అధికార పార్టీలోని అసంతృప్తులతోనూ చర్చలు**

ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న గ్రేటర్? హైదరాబాద్?కు చెందిన పాత టీడీపీ లీడర్లను కూడా కాంగ్రెస్? వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్న ప్రకటించిన సీట్లలో సిట్టింగులందరికీ టికెట్?ఇచ్చారు. దీంతో టీడీపీ నుంచి బీఆర్?ఎస్?లోకి వెళ్లి టికెట్లు ఆశించిన కొందరు లీడర్లు ఇప్పుడు పక్క చూపులు చూస్తున్నారు. వాళ్లతో కూడా కాంగ్రెస్? నేతలు సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిసింది. ముషీరాబాద్? నుంచి ఎంఎన్? శ్రీనివాస్?, సనత్? నగర్ నుంచి టికెట్?ఆశించిన కూన వెంకటేశం గౌడ్?తో పాటు కొంతమంది అధికార పార్టీ ఎమ్మెల్యేలను కూడా కాంగ్రెస్? టచ్? చేసింది. మైనంపల్లి హన్మంత్? రావు కూడా బీఆర్?ఎస్?నుంచి బయటకు వస్తే.. కాంగ్రెస్?లోకి ఆహ్వానించేందుకు రెడీగా ఉన్నట్లు చర్చ జరుగుతోంది. ఇలా ద్వితీయ శ్రేణిలో బలంగా ఉన్న టీడీపీ నాయకులు ఎవరెవరైతే బీఆర్?ఎస్?లోకి వెళ్లారో వాళ్లందరినీ జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్? లో కలిపేసుకోవాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో ఆ లీడర్ల విషయంలో బీఆర్ఎస్ లో టెన్షన్ మొదలైనట్టు తెలుస్తోంది.

# వరద బాధితులకు సహాయం చేయండి

- మొదటి పేజి తరువాయి

చేయాలని, దుప్పట్లు అందజేయాలన్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని పలు కాలనీలు , ఇండ్లు నీటిలో చిక్కుకున్నాయని గవర్నర్ గుర్తు చేశారు. బుధవారం రాజ్ భవన్ నుంచి అన్ని జిల్లాల రెడ్ క్రాస్ యూనిట్, స్టేట్ బ్రాంచ్ నిర్వాహకులతో గవర్నర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కంట్రోల్ రూమ్ లు, హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. గత వరదల టైమ్ లో రెడ్ క్రాస్ యూనిట్లు సమర్థవంతంగా పనిచేశాయని గవర్నర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్, రెడ్ క్రాస్ నిర్వాహకులు అజయ్ మిశ్రాతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా కృష్ణాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణుడి జీవితం ఎన్నో తరాలకు ఆదర్శమన్నారు.

**గవర్నర్ తమిళిసై ఏ4 ఏండ్లు**

తెలంగాణ గవర్నర్?గా తమిళిసై ఈ నెల 9తో 4 ఏండ్ల టర్మ్?ను పూర్తి చేసుకోనున్నారు. ఈ సందర్భంగా 2019 సెప్టెంబర్ 9న ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి.. గవర్నర్ గా తన అనుభవాలు, చేపట్టిన టూర్లు, కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కాఫీ టేబుల్ బుక్ ను ఆమె శుక్రవారం రిలీజ్ చేయనున్నారు. ఏటా గవర్నరే ఈ బుక్ ను విడుదల చేస్తున్నారు.

# అగ్రిగోల్డ్ కేసులో ఈడీ చార్జ్‌షీట్

- మొదటి పేజి తరువాయి

సహా మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో షెల్‌కంపెనీలు, ఏజెంట్లను ఏర్పాటు చేసి డిపాజిట్లు సేకరించింది. ఎక్కువ వడ్డీ ఇస్తామంటూ 32 లక్షల మందికిపైగా ఖాతాదారుల నుంచి రూ.6,380 కోట్లు వసూలు చేసింది. ఇలా వసూలు చేసిన డబ్బును షెల్‌కంపెనీలు, బినామీల పేర్లతో ఆస్తులు కొనుగోలు చేసింది. డిపాజిటర్ల వద్ద సేకరించిన డబ్బు తిరిగి ఇవ్వకుండా మోసం చేసింది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. 2015లో ఏపీలోని వెస్ట్ గోదావరి జిల్లా పెదపాడు పోలీస్‌స్టేషన్‌లో మొదటి ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఆ తరువాత కడప, కర్నూలు, నెల్లూరు, చిత్తూ రు, కర్నాటకలో వరుసగా కేసులు రిజిస్టర్ అయ్యాయి. ఏపీ సీఐడీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం ఏపీ సీఐడీ కేసు ఆధారంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ కింద ఈడీ కేసు రిజిస్టర్ చేసి ఎంక్వైరీ చేసి రూ.4,141 కోట్ల ఆస్తులు అటాచ్ చేసింది.

# ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటి?

- మొదటి పేజి తరువాయి

వంటి ఆర్థిక అంశాలు.. పంటలకు కనీస మద్దతు ధరలు.. అదానీ షేర్ల వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి జేపీసీ ఏర్పాటు.. మణిపూర్ హింసాకాండ.. హరియాణా వంటి రాష్ట్రాల్లో పెరుగుతున్న మత ఘర్షణలు, భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడం.. జనాభా లెక్కల్లో కులగణన.. దెబ్బతిన్న కేంద్ర రాష్ట్రాల సంబంధాలు.. కొన్ని రాష్ట్రాల్లో కరువు, వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలపై చర్చించాలని ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం ఈ 9 అంశాలపై చర్చకు సమయం కేటాయించాలని కోరారు. కాగా.. పార్లమెంటు సమావేశాలపై సోనియా రాజకీయం చేస్తున్నారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ మండిపడ్డారు. లేనిపోని వివాదాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. నిర్దిష్ట నిబంధనల మేరకే 18వ తేదీ నుంచి ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ పార్టీలతో ముందుగా సంప్రదింపులు జరిపే ఆనవాయితీ లేదని స్పష్టం చేశారు. సోనియా తన లేఖలో ప్రస్తావించిన అంశాలను వర్షాకాల సమావేశాల్లోనే చర్చించామని, అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగినప్పుడు ప్రభుత్వం సమాధానాలు కూడా ఇచ్చిందని గుర్తుచేశారు.

**మోదీ భయపడుతున్నారు: జైరాం రమేశ్**

ప్రధాని మోదీ భయపడుతున్నారని.. తొమ్మిదేళ్లలో పూర్తిగా అలసిపోయారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ధ్వజమెత్తారు. దేశంలో నియంతృత్వం నడుస్తోందన్నారు. ఎజెండా లేకుండా పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని చెప్పారు. సోనియా లేఖలోని అంశాలను ఢిల్లీలో విలేకరులకు ఆయన వివరిస్తూ.. మోదీపై విమర్శలు గుప్పించారు. 'విపక్షాలు బెంగళూరులో చర్చలు జరుపుతున్న సమయంలోనే.. చచ్చిపోయిన ఎన్‌డీఏని పునరుద్ధరణకు ప్రయత్నించడం.. 'ఇండియా' కూటమి ఏర్పాటుపై ఆయన స్పందన.. ఏకపక్షంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ఏర్పాటు.. ఇవన్నీ మోదీ యంత్రాంగం భయాందోళనలతో ఉందనడానికి సంకేతాలు. ప్రత్యేక సమావేశాలను మేం బహిష్కరించం. అవి నిర్మాణాత్మకంగా జరగాలని కోరుకుంటున్నాం' అని తెలిపారు.

**యూరోపియన్ ఎంపీలతో రాహుల్ భేటీ!**


యూరప్ పర్యటనకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం యూరోపియన్ ఎంపీలతో సమావేశం కానున్నారు. మంగళవారం ప్రారంభమైన ఈ పర్యటన వారం రోజుల పాటు సాగనుంది. బెల్జియం, ఫ్రాన్స్, నెదర్లాండ్స్, నార్వే దేశాలను రాహుల్ సందర్శించనున్నారు. అందులో భాగంగా.. 7న బెల్జియం రాజధాని బ్రసెల్స్‌లో యూరోపియన్ ఎంపీలతో రాహుల్ సమావేశమవుతారు. 8వ తేదీ ఉదయం అక్కడ కొంతమంది భారతీయ పారిశ్రామికవేత్తలను కలిసి, మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడనున్నారు. అనంతరం పారిసకు వెళ్తారు. 9న అక్కడ ఓ యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించడంతో పాటు ఫ్రెంచ్ పార్లమెంట్ సభ్యులతో రాహుల్ సమావేశమవుతారు. 10న నెదర్లాండ్స్‌కు, 11న నార్వేకు ఆయన వెళ్లనున్నారు.

# వానలు.. ప్రాజెక్టులకు వరదలు!

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం చాలా ప్రాంతాల్లో ముసురుతో కూడిన మోస్తరు వానలు పడ్డాయి. ఖమ్మం, నిజామాబాద్, హైదరాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిశాయి. వానలతో ప్రాజెక్టులకు వరద నీరు చేరుతోంది. నెల రోజుల విరామం తర్వాత శ్రీశైలానికి బుధవారం వరద ప్రవాహాలు నమోదయ్యాయి. ఆగస్టులో వర్షాలు పడకపోవడంతో ఎగువ నుంచి వరద నిలిచిపోయింది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులోకి 16,748 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను 82.76 టీఎంసీలున్నాయి. ఇక ఆల్మట్టి ప్రాజెక్టుకు 784 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. నారాయణపూర్ వద్ద 21,667 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా ప్రాజెక్టులో 29.80 టీఎంసీలున్నాయి. తుంగభద్ర వద్ద 1,191 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. జూరాలకు ప్రస్తుతం 38,600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా విద్యుత్ కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తూ శ్రీశైలం వైపు 39,990 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల మొత్తం ఔట్‌ఫ్లో 40,676 క్యూసెక్కులుగా ఉంది.

**ఎస్సారెస్పీకి పోటెత్తుతున్న వరద..**

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు వరద పోటెత్తుతోంది. ప్రాజెక్టులోకి 60 వేల 265 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరింది. దీంతో 21 వరద గేట్ల ద్వారా 70 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నిజాంసాగర్



ప్రాజెక్టులోకి 48 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఆరు గేట్లు ఎత్తి మంజీరాలోకి అంతే నీటిని విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టులోకి 39,716 క్యూసెక్కుల వరద వస్తుండడంతో.. రెండు గేట్లు ఎత్తి అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీ బ్యారేజీకి 3,07,590 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతోంది. దీంతో బ్యారేజీ 85 గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సరస్వతీ బ్యారేజీకి 58,749 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతోంది. దీంతో దిగువకు 1,21,749 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇక హైదరబాద్ జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద చేరుతోంది. దీంతో రెండు జలాశయాల ఆరు చొప్పున 12 గేట్లను ఎత్తి 6,148 క్యూసెక్కుల వరదను మూసీలోకి వదులుతున్నారు.

**మైసమ్మగూడలో తగ్గిన వరద..**

వానలతో అతలాకుతలమైన మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీలోని మైసమ్మగూడలో పరిస్థితులు చక్కబడుతున్నాయి. వర్షపు నీరు హాస్టళ్లలోకి చేరిన విద్యార్థులు ఇబ్బంది పడిన విషయం విదితమే. దీంతో మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం రాత్రి వరకు ఎక్స్‌కవేటర్లతో తాత్కాలిక కాలువలను తీసి వరద నీరు బయటకు వెళ్లేలా ఏర్పాటు చేశారు. మైసమ్మగూడలోని రోడ్లపై, హాస్టళ్ల పరిసరాలతో పాటు మల్లారెడ్డి యూనివర్సిటీలో నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. ఇటు కోమటిచెరువు నుంచి మైసమ్మగూడ వైపు వర్షపు నీరు రాకుండా కాలువల ద్వారా స్థానికులు మళ్లించారు. ఈనేపథ్యంలోనే మైసమ్మగూడలో అక్రమ కట్టడాలపై కొరడా చేపట్టిన వారికి గుండ్లపోచంపల్లి కమిషనర్ నోటీసులు జారీ చేశారు.

**రెండ్రోజులు వానలు..**

రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో పరిసరాల్లో దక్షిణ ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా తీరాల్లో ఉన్న అల్పపీడన ప్రాంతం, బుధవారం బలహీనపడినట్లు తెలిపింది.

# ఇదిగో.. ల్యాండర్ దిగింది ఇక్కడే..!

- మొదటి పేజి తరువాయి

ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో దిగింది' అని ట్వీట్ చేసింది. ల్యాండర్ దిగిన నాలుగు రోజుల తర్వాత ఈ చిత్రాన్ని తీసినట్టు పేర్కొంది. ల్యాండర్ దిగినప్పుడు కలిగిన రాపిడి వల్ల దాని చుట్టూ ఒక తెల్లటి వలయం ఏర్పడినట్టు ఈ చిత్రంలో తెలుస్తుంది.

# జీ-20 సదస్సు వేళ.. ఢిల్లీలో కూల్చివేతలు!

- మొదటి పేజి తరువాయి

ద క్వింట్, ద వైర్ వంటి వార్తాసంస్థలు ఔననే చెబుతున్నాయి. ఈ మేరకు ప్రత్యేక కథనాలను ప్రచురించాయి. గత ఏడాది డిసెంబరులో భారత్ జీ-20 అధ్యక్ష పగ్గాలు చేపట్టినప్పటి నుంచే ఢిల్లీ నగరంలో మురికివాడలు కనిపించకుండా ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆ కథనాలు ఆరోపించాయి. ముఖ్యంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మురికివాడల్లో ప్రారంభమైన కూల్చివేతలు కొనసాగుతున్నాయని పేర్కొన్నాయి. సదస్సు తేదీ సమీపిస్తుండడంతో.. ప్రపంచ దేశాధినేతలు ప్రయాణించే మార్గంలో మురికివాడలు కనిపించకుండా.. రోడ్లకిరువైపులా బ్యూటిఫికేషన్ పేరుతో ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేస్తోందని తెలిపాయి. నాలుగు ప్రధాన మురికి వాడల్లో కూల్చివేతలకు సంబంధించి 4,125 ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వగా.. ఇప్పటి వరకు 2,325 ఇళ్లను కూల్చివేశారని, దాంతో.. 2.65 లక్షల మంది నిరాశ్రయులయ్యారని వివరించాయి. ఢిల్లీలోని అతిపెద్ద స్లమ్‌లలో ఒకటైన తుగ్లకాబాద్‌లో వెయ్యి ఇళ్లను కూల్చివేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నా.. అనధికారికంగా వాటి సంఖ్య మూడు వేలకు పైనే ఉంటుందని తెలిపాయి. అధికారులు దౌలకువాన్, జహంగీర్‌పురి, వంటి మరో 12 మురికివాడల్లో పలు ఇళ్లకు నోటీసులు ఇవ్వగా.. త్వరలో కూల్చివేతలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. తుగ్లకాబాద్‌కు సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కూల్చివేతలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పీఐబీ) ఈ వార్తలను ఖండించింది. వాస్తవాలపై 'ఫ్యాక్ట్‌చెక్' పేరుతో వివరణ ఇచ్చింది. సీఎన్ఎన్ కథనం సరికాదని, సుప్రీంకోర్టు ఆదేశాలతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కూల్చివేతలకు, జీ-20 సదస్సుకు సంబంధం లేదని వివరించింది.

# దాడులను తిప్పికొట్టాలి

- మొదటి పేజి తరువాయి

వాస్తవాలకే పరిమితమవ్వండి. అలాగే ఈ అంశంపై వర్తమాన పరిస్థితిపై మాట్లాడండి' అని సూచించారు. ఉదయనిధి వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, హిందూ సంస్థలు పెద్దఎత్తున విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలు దేశంలోని 80శాతం మంది భారతీయుల నరమేధానికి పిలుపివ్వడమేనని.. ముంబైలో జరిగిన 'ఇండియా' కూటమి సమావేశంలో హిందూయిజానికి వ్యతిరేకంగా విపక్షాలు తీర్మానించాయని.. అందులో భాగంగానే ఉదయనిధి సనాతన ధర్మాన్ని టార్గెట్ చేశారని, కాంగ్రెస్ ఆయనకు మద్దతిస్తోందని బీజేపీ ధ్వజమెత్తుతోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే, ఎంపీ కార్తి చిదంబరం ఉదయనిధి వ్యాఖ్యలను సమర్థించగా.. టీఎంసీ అధినాయకురాలు, బెంగాల్ సీఎం మమత మాత్రం ఖండించారు. ఇంకోవైపు.. ఉదయనిధి తన వ్యాఖ్యలను సమర్థించుకుంటున్నారు. మళ్లీ మళ్లీ అవే మాటలంటానని ప్రకటిస్తున్నారు. క్షమాపణ చెప్పేందుకు ససేమిరా అంటున్నారు. ఈ నేపథ్యంలో మతపరమైన మనోభావాలను దెబ్బతీశారంటూ ఆయనపైన, ప్రియాంక్ ఖర్గేపైన బుధవారం యూపీలోని రాంపూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆయనపై చర్యలకు తమిళనాడు గవర్నర్ అనుమతి తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు కూడా వస్తున్నాయి.

## ఖలిస్థానీ తీవ్రవాదాన్ని సహించం!

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఢిల్లీలో జీ-20 సమావేశాలకు సునక్ హాజరు కానున్న దృష్ట్యా పీటీఐ వార్తాసంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. ఖలిస్థానీ అనుకూల తీవ్రవాదాన్ని ఎదుర్కోవటానికి భారత్‌తో కలిసి సన్నిహితంగా పని చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా, జీ 20కి భారత్ సారథ్యంపై సునక్ హర్షం వ్యక్తం చేశారు. 'భారత్ విస్తృతి, వైవిధ్యం, ఆ దేశం సాధించిన అసాధారణ విజయాలు.. జీ 20కి సరైన సమయంలో అధ్యక్షత వహించే సరైన దేశం భారతేనని స్పష్టం చేస్తున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భారత్ ప్రపంచస్థాయి నాయకత్వాన్ని చేపడుతోంది. జీ 20కి భారత్ నేతృత్వం వహిస్తున్న ప్రస్తుత సమయంలో వాతావరణ మార్పుల నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వరకు విభిన్న అంతర్జాతీయ సమస్యలపై కలిసి పని చేస్తాం' అని సునక్ వెల్లడించారు.

# ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లుపై ఎందుకు ప్రస్తావించలేదు

హైదరాబాద్ :పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లు గురించి చర్చించాలని ఎందుకు ప్రస్తావించలేదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రశ్నించారు. మహిళా బిల్లుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధిలేదని మరోసారి వెల్లడైందన్నారు. వివిధ ముఖ్య జాతీయ అంశాల్లో మహిళా బిల్లు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రత్యేక సమావేశాల్లో చర్చించేందుకు తొమ్మిది అంశాలను ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీకి సోనియా లేఖ రాసిన విషయం తెలిసిందే. ఇందులో మహిళా బిల్లు లేదు. ఈ అంశంపై కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. తొమ్మిది అంశాలతో పాటు మహిళా బిల్లును పొందుపర్చకపోవడాన్ని కవిత తీవ్రంగా తప్పుబట్టారు. ప్రధానికి రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి ఎందుకు ప్రస్తావించలేదో చెప్పాలన్నారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిథ్యం జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశం కాదా? మహిళా బిల్లును కాంగ్రెస్ పూర్తిగా విస్మరిస్తున్నట్టు తేటతెల్లమైందని వ్యాఖ్యానించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ముఖ్యమైన మహిళా బిల్లుపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు.

# హైవేపై లారీని అడ్డంగా ఆపిన డ్రైవర్.. వేగంగా వచ్చి ఢీకొన్న వ్యాన్.. ఆరుగురి దుర్మరణం

ఓ లారీ డ్రైవర్ బాధ్యతారాహిత్యం ఆరుగురి ప్రాణాలను బలితీసుకుంది. జాతీయ రహదారిపై లారీని పద్ధతి ప్రకారం కాకుండా, అడ్డంగా పార్క్ చేయడంతో అది ప్రమాదానికి దారితీసింది. లారీ వెనుక భాగం రోడ్డు అంచున కాకుండా రోడ్డుకు మధ్యకు వచ్చే విధంగా లారీని డ్రైవర్ నిలిపివేశాడు. వెనుక నుంచి వేగంగా వచ్చిన వ్యాన్ లారీని బలంగా ఢీకొట్టి ఆగిపోయింది. అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అయింది. లారీని వ్యాన్ ఢీకొని ఆగిపోగా, కొన్ని సెకన్ల తర్వాత లారీ డ్రైవర్ విషయాన్ని గ్రహించి కనీసం కిందకు దిగకుండా దాన్ని అలాగే ముందుకు పోనిచ్చేశాడు. అక్కడి నుంచి తప్పించుకుపోయాడు. తమిళనాడులోని సేలం-ఈరోడ్ హైవేపై బుధవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో వ్యాన్ లో ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా ఎంగూర్ నుంచి పెరుంతరైకి వెళుతున్నారు. తీవ్ర గాయాలతో ప్రమాద స్థలంలోనే ఆరుగురు మరణించారు. గాయపడిన డ్రైవర్, మరో వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న రిజ్వాన్ అర్షద్ జీ.మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శుభ తెలంగాణ :** కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడినది.బుదవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్లలో ఉన్న సరోజినీ గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా కర్ణాటక శివాజీ నగర్ శాసనసభ్యులు మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ ఎలక్షన్ అబ్జర్వర్ ఇంచార్జ్ రిజ్వాన్ అర్షద్ జీ మరియు అతిథులు టిపిసిసి ప్రతినిధి కోలాన్ హనుమంత్ రెడ్డి. టిపిసిసి ప్రధాన కార్యదర్శులు జోష్నా శివారెడ్డి,.నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రానున్న రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని రేవంత్ రెడ్డిని సీఎంగా కుర్చీలో కూర్చో పెడతామని వారు కొనియాడారు. ఇప్పటికే ప్రజల్లో చైతన్యం వచ్చిందని కుటుంబ పరిపాలన కొనసాగుతుందని అధికార పార్టీకి చెందిన నాయకులు వారి అనుచరులు ఇష్టానుసారంగా కబ్జాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ స్థలానికి అందజేయడంతో వర్షాలు వచ్చినప్పుడు కాలనీలో పూర్తిగా సముద్రంలో తయారవుతున్నాయని వర్షాకాలం వస్తే కుత్బుల్లాపూర్ ప్రజలు భయాందోళన చెందుతున్నారని కోరుమాండి పడ్డారు ప్రతి ఒక్క కార్యకర్త కంకణ భక్తుడై ఉన్నాడని అదృష్టనం టికెట్ ఎవరికి ప్రకటించడం వారి గెలుపు కోసం పనిచేస్తామని వారు తెలిపారు ఈ సమావేశంలో పున్నారెడ్డి తో పాటు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి.ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక అశోక్ రెడ్డి,కొంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్. కొంపల్లి మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్లా మాధవి గోపాల్ రెడ్డి.కొంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివాజీ కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , డప్పు నరేందర్.కొంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కావలి గోపాల్.శ్రీనివాస్ పాటిల్.రాము గౌడ్ మరియు కొంపల్లి మున్సిపల్ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇబ్రహీం ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్. ఓబిసి అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్. ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అశోక్ రెడ్డి. చింటూ, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, మమత యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఇంటింటా యజ్ఞ కార్యక్రమం.



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని బుధవారం నాడు సనాతన వైదిక హింధూ ధర్మ పరిరక్షణ లో భాగంగా శ్రావణ మాసంలో ఆర్య సమాజం ఆధ్యర్యంలో ఇంటింటా యజ్ఞం లో భాగంగా నేడు బీజేపీ కామారెడ్డి జిల్లా ఓబీసి ఉపాధ్యాక్షులు చాకలి అశోక్ రాజ్ గారి ఇంట్లో ఈశ్వర ప్రియమైన యజ్ఞం చేయడం జరిగింది.

వైదిక సనాతన హిందూ ధర్మాన్ని గడప గడపకు తీసుకవెళ్తున్న ఆర్య సమాజం పెద్దలందరికీ ధన్య వాదములు తెలియజేస్తూ యజ్ఞం చేయడం చాలా ఉత్తమమైన కార్యక్రమమని ఆర్య సమాజం కమిటి సభ్యులకు పెద్దలందరికీ అశోక్ రాజ్ గారు కుటుంబ సమేతంగా చిన్న పాటి శాలువాలతో సన్మానం చేస్తూ ఓం కా జెండా ఊంఛారహే అని కొనియాడారు అలాగే ఎవరైనా సరే

ఈ శ్రావణ మాసంలో కాని మరియు ఇతర నూతన శుభ కార్యాలు పుట్టిన రోజు పెళ్లి రోజు సందర్భంగా మా ఇంట్లో యజ్ఞం చేయించుకుంటాం అని మీరు కోరిన ప్రతి ఒక్కరూ కులాలకు అతీతంగా తమ ఇంట్లో యజ్ఞం చేయడం కొరకు ఎప్పుడు ఆహ్వానించిన ఆర్య సమాజం సభ్యులు యజ్ఞం చేయుటకై సిద్ధమని ఈ సందర్భంగా మరొక మారు తెలియ జేస్తూ సనాతన హింధు ధర్మాన్ని గడప గడపకు తీసుకపోవడమే ఆర్య సమాజం ముఖ్య లక్ష్యం అని దయానంద సరస్వతి ఆశయాలను నేరవేరుస్తామని ఆర్య సమాజం కమిటి పెద్దలు వెన్నెముక రామస్వామి గారు సన్నపుల్ల దత్తాత్రేయ గారు, గంగ సుధాకర్ గుప్త ,గంగ నరేందర్ గుప్త,పడిగెల కుమార్ గుప్త,సన్నపుల్ల మధు గారు,చిలువెలి అంబదాస్ గారు,గుర్రపు బాల్ రాజ్ గారు,నారాయణ్ మామ అలాగే బీజేపీ సీనియర్ నాయకులు జిల్లా ఓబీసి ఉపాధ్యక్షులు చాకలి అశోక్ రాజ్ గారు ఈ సందర్భంగా తెలియ జేశారు .

## భీమలింగం వద్ద పరవళ్ళు తొక్కుతున్న మూసి

- రోడ్డుపై పారుతున్న వరద ప్రవాహం
- తీవ్ర ఇబ్బందులు పడ్డ వాహనదారులు
- నూతన బ్రిడ్జిని నిర్మించాలి



**వలిగొండ శుభ తెలంగాణ :**హైదరాబాదులో చిన్న వాన పడితే చాలు అక్కడి ప్రాంతాలన్నీ జలమయమై అక్కడి రోడ్లమీద నీళ్లతో దిగువ ప్రాంతానికి మూసి ప్రవహిస్తూ ఉంటుంది. దీనిలో భాగంగానే యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని సంగం గ్రామం వద్దగల భీమలింగం కత్వ వద్ద మూసి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్డు పైనుంచి వరద ప్రవాహం పోటెత్తడంతో అవతలికి ఇవతలికి రాకపోకలు స్తంభించాయి. దీనితో వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. ఈ బ్రిడ్జి గురించి ఎప్పటినుంచో ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా కూడా ఇప్పటిదాకా స్పందించకపోవడం గమనార్హం. ఈ బ్రిడ్జిని కొద్దిగా ఎత్తు పెంచితే ఇలాంటి ఇబ్బంది ఏర్పడకుండా ఉంటాయని గ్రామ ప్రజలు వాపోయారు.

# పటాన్ చెరువు నియోజకవర్గ స్థాయి రజకుల ఐఖ్యవేదిక సమావేశం.






- రాష్ట్రప్రభుత్వంలో బి.సిలు అన్యాయం జరుగుతుంది.
- బిసి బిడ్డకు చట్టసభలో సీటు ఇవ్వాలి.
- సబ్బండ వర్గాలు బి.సి.సీటుకై ఎదురిచూపు.
- నీలం మద్దన్నకు రజకుల మద్దతు.


**శుభ తెలంగాణ :**పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ ఎక్స్ రోడ్ బాలాజీ ఫంక్షన్ హాల్లో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్ ఆధ్వర్యంలో పటాన్చెరువు నియోజకవర్గ స్థాయి రజకుల ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. పటాన్ చెరు బీ అర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తృటిలో అవకాశం కోల్పోయిన నీలం మధు ముదిరాజ్ కు సబ్బండ వర్గాల ప్రజల మద్దతు రోజు రోజు కు పెరుగుతుంది. నీలం మధు కు మద్ధతుగా అన్ని బీసీ వర్గాలు ఏకమవుతున్నాయి. ఐక్యమత్యంతో ముందుకు సాగి నీలం మధు ను ఎమ్మెల్యే గా గెలిపించాలని డిసైడ్ అవుతున్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ ను ప్రకటించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరుతున్నారు. ఎమ్మెల్యే టికెట్ నీలం కు కేటాయిస్తే గెలిపించి మీ చేతిలో పెడతామంటూ భరోసా ఇస్తున్నారు. మరొక అడుగు ముందుకు వేసి అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేద్దామని మా అందరి మద్దతు మీకే ఉంటుందని తేల్చి చెప్తున్నారు. నీలం మధుకు తోడుగా పటాన్చెరు నియోజకవర్గ మెజారిటీ రజక సంఘులు కదిలాయి. ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తమ సామాజిక వర్గం అంతా కదిలి నీలం మధును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని చెప్తున్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అతి పెద్దదైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి తమకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నీలం మధు బాటలోనే మేమంతా పయనిస్తామని రజకులు వెల్లడిస్తున్నారు. టికెట్ల కేటాయింపులో కేసీఆర్ బీసీ వర్గాలను మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్న రజకులకు ఒక టికెట్టు కూడా కేటాయించకపోవడం తప్పు పట్టారు,పటాన్ చెరు నియోజకవర్గంలో మెజారిటీ బీసీలున్నారని దానికి తోడు సబ్బండ వర్గాల పక్షాన నీలం మధు ముదిరాజ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా నిలబడుతున్నారన్నారు. అటు మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుతూ వారి గాధలను భవిష్యత్తు తరాలకు తెలియజేసే ఉద్దేశంతో వారి పోరాటాన్ని గుర్తుచేసేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించుకొని పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. నీలం కు టికెట్ ఇస్తే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో ముందుకు సాగి భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకొని తమ ముందుకు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. లేని పక్షంలో పోరాటం తమకు కొత్త కాదని చాకలి ఐలమ్మ వారసులుగా తమ వర్గం అంతా నీలం మధు పక్షాన నిలబడి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయించి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తామంతా చొరవ తీసుకొని నీలం మధు ముదిరాజ్ కి మద్దతుగా మరిన్ని బహుజన సామాజిక వర్గాలను ఏకం చేసి సామాజిక న్యాయం, రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తామని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మండల అధ్యక్షులు గణేష్, గుమ్మడిదల మండల అధ్యక్షులు వీరెష్,అమీన్పూర్ మండలాధ్యక్షులు నాగేష్, రామచంద్రపురం మండల అధ్యక్షులు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య,లక్ష్మణ్, ఆశయ్య,రవి,సందీప్,గోపాల్,నారాయణ, సురేశ్,బాలకృష్ణ, రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రావు నగర్ లో ఘనంగా శ్రీకృష్ణాఅష్టమి వేడుకలు...

ప్రత్యేక పూజలు చేసిన ఇస్కాన్ టెంపులు పూజారులు..

బుదవారం నగరంలోని పలు ప్రాంతాల్లో గోకుల అష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 6,(శుభ తెలంగాణ)**ఏఎస్ రావునగర్ గోకుల్నగర్ లోని శ్రీరాధక్రిష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గోకులష్టమి వేడుకలలో భాగంగా ఉదయం నుంచి 8 గంటలకు దర్శణ హరతి కార్యక్రమం, ఎనిమిది గంటల ముప్పైయి నిమిషలకు భాగవత కథ ప్రవచానాలు పది గంటలకు సుధర్శణ హరతి, మద్యాహ్నం రెండు గంటలకు హరినామ సంకీర్తనల భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్వామివారి తీర్ధ ప్రసాదాల వితరణ అనంతరం అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఇస్కాన్ ఆలయ పూజారులు వేదంత చైతన్య,పావన దోరంగదా,మాధవప్రభు,పవన్ దాస్, గోకుల్ రంజాన్ దాస్,ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈపూజా ఈకార్యక్రమంలో పూలపల్లి మాధవ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రాము యాదవ్, లక్ష్మన్ యాదవ్, క్రిష్ణయాదవ్, మాజీ కౌన్సిలర్ పూలపల్లి భవిత, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు నుండి గూడూరు కు బస్సు సౌకర్యం.



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ ఆర్టీసీ డిపో తొర్రూరు నుండి గూడూరుకు బస్సు సౌకర్యం బుధవారం రోజు నుండి కల్పించారు. తొర్రూరు,ఇనుగుర్తి, కేసముద్రం మీదుగా గూడూరుకు వెళ్లడానికి ప్రయాణికులు ఇబ్బంది పడటమే కాకుండా సమయానికి వెళ్లాల్సిన గమ్యానికి ఆటోలు కూడా లేకపోవడంతో ఆ సమస్యకు స్వస్తి పలికి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా డిపో మేనేజర్ సరైన పని దినాలలో బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ఆ ఆ గ్రామాల ప్రజలు డిపో మేనేజర్ కు ధన్యవాదాలు తెలిపారు.


## బీ ఎల్ ఆర్ కి మద్దతు ప్రకటించిన చర్లపల్లి కార్పొరేటర్..



**చర్లపల్లి డివిజన్,సెప్టెంబర్ 6,(శుభ తెలంగాణ)**ఉప్పల్ నియోజకవర్గ బీఎల్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు ఉంటుందని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.బుధవారం చర్లపల్లి లోని తన నివాసంలో ఏర్పాటు చేసినా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఎల్ఆర్ పార్టీ అధిష్టానం మేరకు పార్టీ ప్రకటించిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ గెలిపిస్తామని వారు తెలిపారు.గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కలసికట్టుగా పనిచేస్తాం అని అన్నారు.అనంతరం ఉప్పల్ నియోజవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణకు చొరవ చూపండి:

కొలన్ హన్మంత్ రెడ్డికి ఎంఆర్పిఎస్ నాయకుల వినతి....



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6 శుభ తెలంగాణ :**ఎస్సి రిజర్వేషన్ ల వర్గీకరణకై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని,సామజిక న్యాయ ప్రాతిపాదికన జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు ఎస్సిల్లోని అన్ని కులాలకు అందేలా కాంగ్రెస్ పార్టీ చొరవ చూపాలని ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బుధవారం టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి కొలను హన్మంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కొంపల్లిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో చేవెళ్ల సభలో వర్గీకరణ కు అనుకూలంగా తీర్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడానికి బిజెపిపై ఒత్తిడి తేవాలని, మేడ్చల్ జిల్లా పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ అంశంపై మాట్లాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మెస్పీ పార్టీ జనరల్ సెక్రెటరీ సిలువేరు శ్రీనివాస్ మాదిగ, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎంఆర్పిఎస్, ఎమ్మెస్పీ పార్టీ అధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ,ఇసురం రమేష్ మాదిగ, ఎంఎంఎస్ మహిళా నాయకురాలు సలోమీ మాదిగ,శశికళ మాదిగ,సరూప మాదిగ కవిత మాదిగ,లలిత మాదిగ ,రమ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును దుర్వినియోగం చెయ్యవద్దు



మడిపల్లి విక్రమ్,34 వ వార్డు కౌన్సిలర్

**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రజాస్వామ్య దేశం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కురాజ్యాంగము కల్పించింది అని అట్టి ఓటు హక్కు ను సద్వినియోగంచేసు కోవాలసిన బాధ్యత ఓటరు దానిని దుర్వినియోగం చేయవొద్దుఅని 34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లివిక్రమ్ వార్డు అధికారి ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ అన్నారు.ఓటర్ అవైర్ నెస్ కార్యక్రమంలో భాగంగా బుధ వారం రోజున 34వ వార్డు లో నిర్వహించిన రంగవల్లి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఓటు యొక్క ఆవశ్యకత ను వార్డు ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించినరంగువల్లీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకుబహుమతి ప్రధానము చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.పి.లురోజా అశ్విని,సక్కుబాయి లక్ష్మి ,రాజేశ్వరి ,మంగమ్మ,అఖిల శ్రీకాంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వల్లే కులవృత్తులకు పూర్వ వైభవం

- ప్రభుత్వ సహాయంతో కుల వృత్తిదారులకు ఆర్థిక భరోసా
- 300 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందించిన ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్



**శుభ తెలంగాణ :** గత పాలకుల హయాంలో నిర్వీర్యమైన కులవృత్తులకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి కేసీఆర్ దే అని తుంగతుర్తి ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 300 మంది చేతివృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.లక్ష విలువ చేసే గ్రాంట్ చెక్కులను తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు నుంచే సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ఒక ఆలోచనతో ఉన్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి సీఎం అయ్యాక తన ఆలోచనలకు రూపం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమపాళ్లతో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు.ఉద్యమకారుడిగా ప్రజల కష్టాన్ని దగ్గరగా చుసిన కేసీఆర్, వారి కష్టాలను తొలగించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో వ్యవసాయం బాగుంటేనే అందరూ బాగుంటారని నమ్మిన సీఎం కేసీఆర్ వ్యవసాయం దండుగ అనే స్థాయి నుంచి పండుగ అనేలా తీర్చిదిద్దారన్నారు. దీంతో పట్టణాలకు వలసలు వెళ్లినవారు తిరిగివచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. గొల్ల, కురుమలకు సబ్సిడీ గొర్రెలు, మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీ, నేతన్నలకు చేయూత అందించడంతో పాటు ప్రస్తుతం చేతి వృత్తులను నమ్ముకుని జీవించే 15 కులాల వారికి రూ.లక్ష గ్రాంట్‌ను అందిస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రభుత్వ సహాయంతో కుల వృత్తిదారులకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు.గతంలో ప్రభుత్వాలు ఏవో పథకాలు తెచ్చినా బ్యాంకుల చుట్టూ తిరగడమే తప్ప రూపాయి వచ్చింది లేదు. కానీ, ఇప్పుడు ఎక్కడా తిరగకుండానే లక్ష రూపాయలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి దే అన్నారు.కుల వృత్తులను కాపాడేందుకు తీసుకువస్తున్న పథకాలతో మళ్లీ మంచి రోజులు వచ్చాయన్నారు. గ్రామాల్లో మళ్లీ వృత్తి పని చేసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. మారుతున్న కాలంలో వస్తున్న మార్పులతో పనులు కూడా ఉండడం లేదన్నారు.. దీనిని గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు చేయూత పథకం ద్వారా అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సాయంతో కొత్త యంత్రాలను కొనుగోలు చేసుకొని వృత్తి పని చేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. ఇలాంటి పథకాలను తీసుకువస్తున్న ముఖ్యమంత్రికి తెలంగాణ ప్రజానీకం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు.కాగా, పాలన చేతకాని విపక్షాలు సీఎం కేసీఆర్ మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు మూడు పూటలు తిండి పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్న మంత్రి ,దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణ గా తెలంగాణ ఆవిర్భవించింది అన్నారు.. కాంగ్రెస్ , బిజెపి పాలన లోని రాష్ట్రాల్లో ఆకలి కేకలు, కరెంట్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. ఇంకా మాట్లాడితే ఇప్పటికీ చాలా చోట్ల ప్రజలకు కరెంట్ అంటే నే తెలువని పరిస్థితులు అక్కడ ఉన్నాయన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు రావాలంటే సీఎం కేసీఆర్ పరో పది కాలాల పాటు సీఎంగా ఉండాలన్నారు. అవసరం అయిన సందర్భాలలో ప్రజలు కేసీఆర్ కు అండగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ రజాక్, డి పి ఓ కిరణ్ మరియు జడ్పిటిసిలు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎంపీపీలు సర్పంచులు ఎంపిటిసిలు, రైతు బంధు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ మరియు రైల్వే శాఖ భాగస్వామ్యంతో పార్సల్ సర్వీసెస్



**శుభ తెలంగాణ :** తపాలా శాఖ వినియోగదారు లకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ కొత్త పుంతలు తొక్కుతోంది. భారతీయ రైల్వే భాగ స్వామ్యంతో ఎక్స్ ప్రెస్ కార్గో సర్వీస్ శ్రీకారం చుట్టింది. గుర్తించిన మార్గాల్లో ఎలాంటి సరుకులనైనా పార్శిల్ రూపంలో అందించనుంది. కనీసం 35 కిలోల నుంచి ఆ పైబడి ఎంత బరు వున్న సరుకులనైనా పంపవచ్చు. తపాలా శాఖ స్వీకరించిన సరకులను సంబంధిత చిరునామాకు పికప్ డోర్ స్టెప్ డెలివరీ పేరిట చేరవేస్తారు. సరుకులను పంపిన తర్వాత అవి ఏ ప్రాంతంలో ఉన్నాయో కూడా ఆన్లైనీలో చూసుకునే ట్రాకింగ్ సౌకర్యం కల్పించారు. ప్రమాదవశాత్తు సరకులకు ఏమైనా డ్యామేజ్ జరిగితే పరిహారం పొందేలా తక్కువ మొత్తం ప్రీమియం తోనే బీమా సౌకర్యం కూడా కల్పిస్తారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని సుమారు 23 టన్నుల సామర్థ్యంతో కూడిన ఒక ప్రత్యేక రైల్వే బోగిని కూడా కేటాయించమున్నట్లు తపాలా శాఖ అధికారులు తెలిపారు. సరకులే కాకుండా రిజిస్టర్, బిజినెస్, స్పీడ్పోస్ట్ పార్మిల్ వంటి సదుపాయాలు కూడా అందుబాటులోకి తెచ్చారు. వర్తకులు, వ్యాపారులు, ప్రజలు తపాలా-రైల్వే కార్గో సర్వీసులను వినియోగించుకోవాలని సూర్యాపేట ఈస్ట్ జోన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్ కోరారు. వివరాలకు దగ్గర్లోని తపాలా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్6 శుభ తెలంగాణ :** యాచారం మండలం తక్కళ్ళ పల్లి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు , రాష్ట్ర యువ నాయకులు అభిషేక్ మాల్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేస్తూ , కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు పేద ప్రజలకు అందించిన పథకాలను గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.అదేవిధంగా ఈదుర్మార్గపు బి .ఆర్. ఎస్ పాలనా గురించి చెబుతూ ప్రజా వ్యతిరేక పాలనపైన విరుచుకుపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొడుకు కలసి నియోజకవర్గ లోని పేద ప్రజల ప్రభుత్వ భూముల ని కబ్జాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు . అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.రాబోయే ఎన్నికలలో మండలం లో నాయకుడు నుండి కార్యకర్త వరకు ప్రతిఒక్కరు కలసి కట్టుగా పనిచేసి నియోజకవర్గ ము లో కాంగ్రెస్ పార్టీ నుండి మల్ రెడ్డి రంగారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సన బాధ్యత మనదరిపైనా ఉన్నదని హితోపదేశం చేసారు.ఈ కార్యక్రమంలో పి .ఏ .సి. ఎస్ మాజీ చైర్మన్ నాయిని సుధర్శన్ రెడ్డి , సీనియర్ నాయకురాలు అమృతసాగర్ , జిల్లా నాయకులు గులామ్ అక్బర్ , ఉప్పల భాస్కర్ , ముచ్చర్ల సంపత్ , వరికుప్పల సుధాకర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకట్ రెడ్డి , మండల్ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ లిక్కి పాండు రంగారెడ్డి , మాజీ ఎం .పి .టి .సి గడలా మల్లేష్ మాధవి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం , ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్ రావు , బెత జంగయ్య , మండల్ బి.సి సెల్ ప్రెసిడెంట్ తిరుమలేష్ , ఎస్సి సెల్ ప్రెసిడెంట్ చిన్నోళ్ళ మల్లేష్ , రాంనాథ్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకులూ ఎన్ను భరత్ రెడ్డి , యూత్ మండల్ జనరల్ సెక్రటరీ పాశం జయప్రకాశ్ , విజయ్ , గ్రామా అధ్యక్షులు మద్దెల వెంకటేష్ , యూత్ అధ్యక్షులు తులసి , శ్రీశైలం ప్రశాంత్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మాతృ శ్రీ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రంలోని. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మాతృశ్రీ హైస్కూల్ పరిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు చిన్నారి విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణులు, గోపికల వేషధారణతో పాఠశాలకు విచ్చేసి పలు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు.పాఠశాల ఆవరణమంతావేడుకలతో కళకళలాడింది, కృష్ణుని పూజా కార్యక్రమాలు ముగిసిన తర్వాత గోపిక కృష్ణుల నృత్యాలు అలరించాయి..ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించగా గోప బాలురు పోటీపడి ఉట్లు కొడుతుండగా గోప బాలికల రంగు నీళ్లను చల్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అంజన్ గౌడ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బందు, బీసీ బందుఇవ్వాలి

- బీజేవైఎం మండల అధ్యక్షుడు సంజయ్



**శుభ తెలంగాణ :** రామన్నగూడెం గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు, బీసీ బందు,ఇవ్వాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కరికి వచ్చిన దళిత బంధు పదిమందికి ఇవ్వడంలో అంతర్యం ఏమిటని ఇది ఎలక్షన్ల కోసమేనా.. ఎలక్షన్ల టైంలో దళిత బంద్ ఇచ్చిన వారిని మత్రమే ఓటు అడగాలని వారు అన్నారు. గ్రామంలో బీసీ బందు పథకాన్ని నలుగురికి వస్తే ఎనిమిది మందికి ఇచ్చిన సర్పంచ్ అసలు లబ్ధిదారులను ఏ ప్రతిపాదికను ఎంపిక చేశారు అని వారి ప్రశ్నించారు. ఎలక్షన్ లోపు అందరికీ దళిత బంధు మరియు గృహలక్ష్మి పథకం రావాలని వారు డిమాండ్ చేశారు.

## భువనగిరి నియోజకవర్గం పాదాధికారుల ముఖ్య సమావేశం




హాజరైన కర్ణాటక ఎమ్మెల్యే మానే శ్రీనివాస్

**వలిగొండ శుభ తెలంగాణ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ పాదాది కారుల సమావేశం కర్ణాటక హంగల్ శాసనసభ్యులు మానే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ హాజరు కావడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పంజాల రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఎవరికి నిర్ణయించి టికెట్ ఇచ్చినా వారికి పూర్తిగా నా మద్దతు ఉంటుంది గ్రామాలలో ఉన్న ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి తోడుపడాలని మీ గ్రామాలలో ఏ సమస్య ఉన్న ఇంకేదైనా ఉన్న నేను మీకు అండగా నిలుస్తా ఈసారి భువనగిరి ఖీల పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేసేది కాయం అన్ని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా "ప్రెస్ క్లబ్" అధ్యక్షుడిగాకందుకూరి యాదగిరి



**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ అనుబంధం సూర్యపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కందుకూరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిటీ అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా ధూపాటి శ్యాంబాబు,ప్రధాన కార్యదర్శిగా కొరివి సతీష్ యాదవ్,కోశాధికారిగా దుర్గం బాలు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా అన్ని నియోజకవర్గాల టీఎస్ జేఏ అనుబంధ ప్రెస్ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఇందుకోసం అసోసియేషన్ మిత్రులు సమయాతం కావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల సమస్యల కోసం అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అసోసియేషన్ గౌరవ కమిటీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.

## ఎన్నికల్లో ప్రలోభాలు అరికట్టాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**శుభ తెలంగాణ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రానున్న అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. బుదవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల్లో మద్యం, నగదు, విలువైన వస్తువుల పంపిణీని నిరోధించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదాయ పన్ను శాఖ అధికారులను ఆదేశించారు. ఆసాధారణ బ్యాంకు లావాదేవిలపై నిఘ ఉంచాలని , బ్యాంకుల్లో పది లక్షలకు పైన జరిగిన లావాదేవీలను ఐటీ శాఖకు ప్రతిరోజు అందజేయాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న నగదును పసిగట్టేందుకు నిఘా పెటాలని, బస్టాండు, రైల్వేస్టేషన్‌లు, ఇతర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ నెలలో గత సంవత్సరం అమ్మకాలను పోల్చడం ద్వారా మద్యం యొక్క సగటు అమ్మకాలను గుర్తించాలని ప్రతి వారం అమ్మకాలపై నివేదికలు అందించాలని తెలిపారు. పన్ను చెల్లింపు, కమర్షియల్ టాక్స్ వివరాలను ఆయా శాఖల అధికారులు ప్రతి బుధవారం నివేధికలు అందించాలని తెలిపారు. టీవీ షో రూమ్, రైస్ కుక్కర్లు తదితరులకు చెందిన హెూల్సేల్ దుకాణాల నుండి కూడా నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు , చీరలు, చొక్కాలు, క్యాపులు, మాస్కులు వంటి వస్తువుల తరలింపును పర్యవేక్షించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో జిఎస్టి బృందాలు విస్తృతంగా తనిఖి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి. రాజేంద్ర ప్రసాద్, అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడ్డి డిఎస్పీలు రవి, ప్రకాష్, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి ప్రకాష్‌శర్మ, ఎల్ డి ఎం చింతల బుజ్జి ఎంసిఎంసి నోడల్ ఆఫీసర్ సతీష్ కుమార్ ఇతర నోడల్ అధికారలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



**చౌటుప్పల్. సెప్టెంబర్ 6. శుభ తెలంగాణ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 9న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతి వైష్ణవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కక్షి దారులు రాజీమార్గంలో తమ కేసులను పరిష్కరించుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి పత్రిక ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పాల పరమేష్, జాయింట్ సెక్రటరీ జెల్లా రమేష్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, ట్రెజరరీ మహిపాల్ రెడ్డి లైబ్రరీయన్ శేఖర్, లేడీ రిప్రజెంటేటివ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరేణుకఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠకు రావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కి ఆహ్వానం...



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 6 శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో ఈనెల 12వ తేదీన నిర్వహించే శ్రీరేణుకఎల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలకు రావాలని ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని నిర్వాహకులు శంభీపూర్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాబా శ్రీను, కుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, నరేష్, రామకృష్ణ, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తల కోరివి పెట్టిన కూతురు.

- చీర ప్రభాకర్ మృతికి చింతించిన ఎమ్మెల్యే.
- భౌతిక కాయానికి పూలమాల
- ప్రగాఢ సంతాపం తెలిపిన బానోత్ శంకర్ నాయక్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మెడికల్ షాప్ కమిటీ అధ్యక్షులు చీర.ప్రభాకర్ మంగళవారం ఉదయం మరణించగా బుధవారం ఆయన పెద్ద కుమార్తె అయిన దివ్య తండ్రికి అంతిమయాత్రలో పాల్గొని తల కోరివి పెట్టారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆయన అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రభాకర్ భార్యకు ఇద్దరు కూతుళ్లు బిఆర్ఎస్ పార్టీ పరంగా తోడుగా నీడగా ఉంటుందని ధైర్యం చెప్పి ఎలాంటి ఆలోచనలకు అధైర్య పడద్దని ఆ కుటుంబంలో ధైర్యం నింపారు. వేంవెంకట కృష్ణారెడ్డి, సంపత్ రావు, నూకల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పులిగిల్లలో ఉట్టి కొట్టే కార్యక్రమం

- గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమం
- పాల్గొన్న గ్రామ యువత, గ్రామ పెద్దలు



**వలిగొండ సెప్టెంబర్ 6 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని గ్రామ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉట్టి కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాడుకు ఉట్టిని కట్టి గ్రామ పెద్ద పైకి కిందికి లాగుతుండడంతో గ్రామంలోని యువత కేరింతలు కొడుతూ దాన్ని తాకడానికి ప్రయత్నిస్తుంటారు. దాన్ని తన చేత్తో ఎవరైతే మొదటగా తాకడం జరుగుతుందో వారు ఆంజనేయ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందుతారని నమ్మకం. అందుకే ఒకరి తర్వాత ఒకరు వెళ్లి పక్కనున్నవారు వారి మీద నీళ్లు చల్లుతుండడంతో ఆ ఉట్టిని అందుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బంగారు ఆభరణాలు అప్పగించిన ఎస్సై సతీష్ రెడ్డి

**శుభ తెలంగాణ :** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సౌమ్య అనే మహిళ తన బంగారు ఉంగరాలు, కాళ్ల పట్టీలను జువెలరీ షాపులో మెరుగు పట్టించడానికి వెళ్లి తన ఆభరణాలను పోగొట్టుకుంది. అదే సమయంలో స్థానిక బజరంగ్దళ్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తూ దారిలో దొరికిన బంగారు ఆభరణాలు ఉన్న కవర్ ను పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న బాధితురాలు సౌమ్య పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన ఆభరణాలు పోయాయని తెలియజేసింది. దాంతో ఎస్సై సతీష్ రెడ్డి వెంటనే బజరంగ్దళ్ కార్యకర్తలను పిలిపించి, ఆ వస్తువు అప్పగించిన వారిని శాలువాలతో సత్కరించారు. అనంతరం బాధితురాలు సౌమ్యకు తాను పోగొట్టుకున్న బంగారు ఉంగరాలు, కాళ్ళ పట్టిలను అందజేశారు. తన ఆభరణాలను తనకి ఇప్పించినందుకు ఎస్సై సతీష్ రెడ్డికి సౌమ్య కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రారెడ్డి హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ మండల అధ్యక్షుడు సోమరాజు ప్రదీప్ కుమార్, కుందేళ్ళ వెంకటేష్ , కుందేళ్ళ చెన్నయ, అభినవ్, వినోద్, ఆంజనేయులు, రాజు, నాగరాజు, సుదర్శన్, చింటూ, శివ, తదితరులు పాల్గొన్నారు .

# బయ్యారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చంద్ర మోహన్

**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. బయ్యారం పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ చంద్రమోహన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిధిలో ను, పరిసరాలను, రికార్డ్స్ ను మరియు సర్కిల్ ఆఫీసు లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. 5 ఎస్ అమలు తీరును పరిశీలించారు.
పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన గ్రేవ్ కేసెస్ యొక్క సిడి ఫైల్స్ ను పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, అయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీ నీ కోర్టులో డిపాజిట్ చేసి, క్లోజ్ అయిన కాసెస్ లో కోర్ట్ అనుమతితో డిస్పోసల చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ .....
5%వా% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.
పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో పరిశీలించారు.రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో



కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.
సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ బాబురావు ఎస్సై ఉపేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ పౌరులు...




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్6 శుభ తెలంగాణ :** జగద్గిరిగుట్ట నేటి బాల బాలికలే రేపటి దేశ పౌరులుగా తీర్చిదిద్దబడతారని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు. సుందర్ రావు. అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ లొ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు. విద్యార్థులు ఘనంగా

**గాంధీ నగర్ ప్రైమరీ స్కూల్. ప్రధానోపాధ్యాయులు.సుందర్ రావు...**

నిర్వహించారు అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు. సుందర్ రావు మాట్లాడుతూ. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను ఆయన సాధించిన విజయాలను విద్యార్థులకు తెలిపారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎన్ని విజయాలైన సాధించవచ్చని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా పేరు ప్రతిష్టలుసంపాదించారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన పంజాల రామాంజనేయులు గౌడ్



**శుభ తెలంగాణ :**భువనగిరి మండల పరిధిలోని బొమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చింతల రాజశేఖర్ కుమారునికి అనారోగ్యంతో బాధ పడుతుందని తెలుసుకుని వారి కుటుంబానికి ఆర్థిక సాయం10.000 రూపాయలని అందజేసిన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో భువనగిరి టౌన్ ఉపాధ్యక్షులు జిట్ట మల్లారెడ్డి, మొగిలి నరసింహారెడ్డి, దాసరి మధు , తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం...

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్6 శుభ తెలంగాణ :**శ్రీ వాసవి క్లబ్ వ్యవస్థాపకుడు కె.సి.గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా బుధవారం షాపూర్ నగర్ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సమాజ సేవలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు టీ యు డబ్ల్యూ జే - హెచ్143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు,మహా టివి రిపోర్టర్ సుధీర్ మంకాల,వార్త దిన పత్రిక విలేఖరి జగదీష్ గుప్తా ,సత్యనారయణ గుప్తా మరియు చంద్రశేఖర్ గుప్తా లను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు వాస శ్రీనివాస్




గుప్త,ప్రభాకర్ గుప్తా,వేణుగోపాల్ గుప్త,మూర్తి,ఉపెందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలి అని తహసిల్దార్ కు విన్నపం....

పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్...



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారం గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు, సామాజిక కార్యకర్త కోలా. రవీందర్ ముదిరాజ్ బుధవారం కుత్బుల్లాపూర్ తహసిల్దార్ ఎం డి. రెహమాన్ ని తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టార్ కార్యాలయానికి వేయి గజాల స్థలాన్ని కేటాయించాలని తహసిల్దార్ ను కోరారు. గత చాలాకాలంగా కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టార్ కార్యాలయం సూరారం మెయిన్ రోడ్ సర్కిల్లోని అద్దె భవనంలో కొనసాగుతుందని అందువలన అక్కడికి వచ్చే క్రయ, విక్రయదారులు పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలతో పాటు పలు రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విన్నవించారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలకు కొదవలేదని, ఉన్న ప్రభుత్వ స్థలాలన్నీ కబ్జాలకు గురవుతూ అన్యాక్రాంతమవుతున్నాయని అన్నారు.కాబట్టి అట్టి ప్రభుత్వ స్థలాలను కాపాడి ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించాలని కోరారు. అందులో భాగంగా సబ్ రిజిస్టార్ కార్యాలయానికి వేయి గజాల స్థలాన్ని కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వారెవ్వా..... నీదయ్యా అభిమానం అంటే

- కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రచారం
- బీఆర్ఎస్ పార్టీ పై వెల్లి విరిసిన అభిమానం
- తన బండి నే ప్రచారధంగా మార్చిన కాటం యాదయ్య

**వలిగొండ సెప్టెంబర్ 06 శుభ తెలంగాణ :**పార్టీ ప్రచారం అంటేనే పెద్ద పెద్ద డీజే బాక్సులతో ఐదు ఆరు సుమోలతో ప్రచారం అనుకుంటాం కానీ టిఆర్ఎస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో కెసిఆర్ పై మక్కువతో తన బండి నే ప్రచార రథముగా మార్చిన రాఘవాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాటం యాదయ్య. బుధవారం రోజున వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పర్యటన సందర్భంగా అక్కడ తన రథంతో ప్రచారం చేశాడు.ఎక్కడ టిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లైనా అక్కడ తన బండితో ఆ ఊరు విధులన్నీ తిరిగి ప్రచారం చేస్తాడు. బండికి వెనకాల జెండాతో బండికి మందు బాగాన కెసిఆర్ ,కేటీఆర్ గొంగిడి సునీత ల ప్లకార్డులతో, అదేవిధంగా బండికి చిన్న బ్యాటరీతో నడిచే మైకును పెట్టుకుని పార్టీకి సంబంధించిన పాటలతో ప్రచారాన్ని చేస్తాడు.




## శాస్త్ర గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుని, గోపికల వేషధారణలో చిన్నారులు**

**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 6 శుభ తెలంగాణ** :ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని శాస్త్ర గ్రామర్ హైస్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో అల్లారుముద్దుగా కనిపిస్తూ చూపర్లకు కన్నుల విందుగా కనిపించింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సూర్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com